

# మాదిరి పాఠ్య ప్రణాళిక

(నూతన సాంఘిక శాస్త్ర పాఠ్య పుస్తకము నందు ఆగష్టు సిలబస్ నందు 7వ పాఠ్యాంశమునకు)

**తరగతి: 6వ తరగతి .** **విషయం: సాంఘిక శాస్త్రం.**

**పాఠం పేరు: నేటి వ్యవసాయం.**

**ఉపాధ్యాయుడు: కె.యస్వీ. కృష్ణారెడ్డి.**

**పాఠశాల: జిల్లా ప్రజా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, రావులపాలెం, తూర్పుగోదావరి జిల్లా.**

## స్టెప్ – 1:

ఉపాధాయుడు తరగతి గదిలో బోధనాభ్యసన ప్రక్రియ ప్రారంభంలో "నేటి వ్యవసాయం" అనే పాఠం గురించి ఆలోచింప చేసే ప్రశ్నలు అడుగుతాడు.

- వ్యవసాయం అందరూ చేయడం లేదు. ఎందుకు?
- ఇంకా ఏఏ పనులు చేస్తున్నారు?
- వ్యవసాయం చేసే వారి సంఖ్య తగ్గుతూ ఉంది. ఎందుకు?
- వ్యవసాయం లేని కాలంలో గ్రామస్తులు ఏమి చేస్తారు?
- వ్యవసాయ కూలీలు పనులు లేని కాలంలో ఎక్కడకు వలస వెళ్తారు?
- నేటి వ్యవసాయం లాభసాటిగా ఉందా?
- రైతులు ఎదుర్కొనే సయస్యలేమిటి?
- పనికి ఆహార పధకం వ్యవసాయ కూలీలకు సరైన ఉపాధి కల్పిస్తుందా?

పై ప్రశ్నలకు విద్యార్థులు తమ అనుభవాల ఆధారంగా చెప్పిన సమాధానాలను ఉపాధ్యయుడు నల్ల బల్లపై రాస్తాడు.

## స్టెప్ - 2.

ఉపాధ్యాయుడు తరగతిలోని విద్యార్థుల సంఖ్య ఆధారంగా జట్లుగా చేస్తాడు. ఒక్క జట్టులో నలుగురు లేదా ఐదు మంది ఉండేటట్లు చూస్తాడు.

ఉపాధ్యాయుడు పాఠ్యాంశానికి చెందిన ముఖ్య భావనలైన వ్యవసాయం, వ్యవసాయ కూలీలు, కూలీరేట్లు, చిన్న రైతులు, వంటి వాటిపై విద్యార్థులకు చర్చనీయాంశాలు చెప్పాలి. నల్లబల్లపై రాయాలి. విద్యార్థులు గ్రూప్‌లలో చర్చనీయాంశాలను చర్చించి నోట్ పుస్తకాలలో రాసుకోవాలి. నోటు పుస్తకాలలో రాసుకున్న అంశాలు జట్లవారీగా చెప్పాలి. వాటిని ఉపాధ్యాయుడు నల్లబల్లపై రాయాలి. విద్యార్థులు కీలక ప్రశ్నలకు చెప్పిన సమాధానాలతో సరిపోల్చాలి.

## చర్చనీయాంశాలు

- వెంకటాపురం గ్రామంలో కూలీలు ఏయే రకమైన పనులు చేస్తున్నారు?
- సంవత్సర కాలంలో కూలీల కుటుంబాలకు దొరికే పనులు ఏవి?
- ఏఏ పనులకు స్త్రీ, పురుషులకు కూలీ రేట్లలో తేడాలుంటాయి?
- కూలీ దొరకని కాలంలో కూలీలు ఏమి చేస్తారు?

## స్టెప్ - 3.

విద్యార్థులు వ్యక్తిగతంగా అందరూ నేటి వ్యవసాయం పాఠ్యాంశాన్ని చదవాలి. అర్థం కాని పదాలు, భావనలు ఉంటే వాటిని నోట్ పుస్తకంలో రాసుకోమనాలి. తర్వాత విద్యార్థులు వారు రాసుకొన్న అంశాలను ఉపాధ్యాయుడిని అడుగుతారు.

కానీ ఉపాధ్యాయుడు తాను సమాధానం చెప్పకుండా తోటి విద్యార్థులచే చెప్పిస్తాడు. ఒకవేళ ఎవ్వరూ చెప్పలేకపోతే ఉపాధ్యాయుడు చెబుతాడు.

- కూలీల కోసం ప్రభుత్వం ఏఏ పథకాలు ప్రవేశపెట్టింది?
- నగరాలు, పట్టణాలకు వలసపోయినవారు ఏఏ పనులు చేస్తారు?

# స్టెప్ - 4.

విద్యార్థులు వ్యవసాయంకు సంబంధించి అనుబంధ ప్రశ్నలను అడగనివ్వాలి. అ వి సమకాలీన అంశాలు ప్రతిబింబించేటట్లు ఉండాలి.

- ఎవ్వరూ వ్యవసాయం చేయకపోతే ఏమవుతుంది?
- వ్యవసాయంలో యంత్రాల వాడకం వల్ల కలిగే పరిణామాలు ఏవి?
- వ్యవసాయ పంటలకు గిట్టుబాటు ధరలు ఎందుకు కల్పించాలి?
- పెరుగుతున్న కూలీ రేట్లు, ఎరువుల, క్రిమి సంహారక మందులు వలన వ్యవసాయం లాభదాయక మవుతుందా?
- సన్నకారు రైతులు ఎందుకు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు?
- తూర్పుగోదావరి జిల్లాలో కోనసీమలో క్రాప్ హాలీడే ప్రకటించడానికి కారణాలు ఏమిటి?

# స్టెప్ - 5.

విద్యార్థులను జట్లుగా చేసి “మీ అభ్యసనాన్ని మెరుగుపరుచుకోండి ” అనే దాని క్రింద ఉన్న విషయావగాహన, సమాచార నైపుణ్యాలు, సమకాలీన అంశాలపై ప్రతిస్పం దన ప్రశ్నలపై చర్చింపచేయాలి.

1. వెంకటాపురం గ్రామంలో వలసల నివారణకు, రైతులకు సహాయం చేయడానికి ప్రభుత్వం ఏమి చేస్తుందని మీరు అనుకుంటున్నారు?

2. మీ గ్రామంలో వ్యవసాయ కూలీలను కలిసి కింది సమాచారాన్ని సేకరించండి.

| వ.సం. | వ్యవసాయ కూలీ పేరు | వ్యవసాయంలో పని దొరికే రోజులు | ఎంత కూలీ ఇస్తారు | మిగతా సమయంలో ఏమి పని చేస్తారు | రోజుకు ఎంత కూలీ ఇస్తారు |
|---|---|---|---|---|---|
| 1. | | | | | |
| 2. | | | | | |
| 3. | | | | | |
| 4. | | | | | |
| 5. | | | | | |
| 6. | | | | | |
| 7. | | | | | |
| 8. | | | | | |
| 9. | | | | | |

పై సమాచారం ఆధారంగా క్రింది ప్రశ్నలను విశ్లేషించండి.

1. ఎవరు వ్యవసాయంలో ఎక్కువ కూలీ పొందుతున్నారు?

2. వ్యవసాయ పనులు లేని కాలంలో ఎక్కువగా ఏ పని చేస్తున్నారు?

3. స్త్రీ, పురుషులు పొందే కూలీ మధ్య వ్యత్యాసం ఎంత?

4. వ్యవసాయ కూలీకి, మిగతా సమయంలో చేసే పనుల కూలీకి వ్యత్యాసం ఎంత?

పై ప్రశ్నలకు సమాధానాలు పట్టిక ఆధారంగా రాసి విశ్లేషించాలి. విశ్లేషణ ఆధారంగా ఒక నిర్ణయానికి రావాలి.

- స్త్రీ, పురుషుల కూలీ రేట్లలో తేడాలు ఎందుకు ఉన్నాయి?
  దీనిపై వ్యాఖ్యానించండి.
  ఒక నివేదికను తరగతి గదిలో ప్రదర్శించండి.
  దీనిని వ్యక్తిగతంగా గానీ, జట్లలో గానీ విద్యార్థులచే చేయించాలి. ఈ ప్రాజెక్టు పనిని పాఠ్యాంశాల ఆధారంగా చేయించాలి.
- వలసల నివారణకు ప్రభుత్వం చేసదుతున్న చర్యలు ఏవి?
  విద్యార్థులు ఒక్కొక్క అంశంపై జట్లులో చర్చించాలి. సరియైన సమాధానాలను జట్లలో అందరూ చెపుతున్నారా అని ఉపాధ్యాయుడు పర్యవేక్షణ చేయాలి.

# స్టెప్ – 6

ఉపాధ్యాయుడు విద్యార్థులను జట్లుగా చేసి జట్లలో గుర్తింపజేయడం, చర్చింపచేయడం చేయించాలి.

1. భారతదేశ పటంలో ఆంధ్రప్రదేశ్‌ను గుర్తించడం.
2. ఆంధ్రప్రదేశ్ పటంలో మీ జిల్లాను గుర్తించడం. సరిహద్దు జిల్లాలను గుర్తించడం.
3. రమ, పద్మ, లక్ష్మమ్మ లాంటి వ్యవసాయ కూలీల పట్ల రైతుల ప్రవర్తన ఎలా ఉండాలి? వారికి ఎలాంటి చేయూతనందించాలి?

# స్టెప్ – 7.

విద్యార్థులు నేర్చుకున్న అంశాలను మైండ్ మ్యాపింగ్ ద్వారా ఉపాధ్యాయుడు పరీక్షించాలి.




ఇలా విద్యార్థులు తాము నేర్చుకున్నవి అనగా భావనలకు సంబంధించిన మైండ్ మ్యాపింగ్ ద్వారా స్వయంగా పరీక్షించుకోవచ్చు.

ఉపాధ్యాయుడు కూడా నల్లబల్లపై విద్యార్థులచే చేయించాలి.

అలాగే విషయావగాహన, సమాచార నైపుణ్యాలు, సమకాలీన అంశాలపై ప్రతిస్పందన, పట నైపుణ్యాలు, ప్రాజెక్టుపని, ప్రశంసకు సంబంధించిన ప్రశ్నలు పిల్లల నోట్ బుక్స్‌లో వ్రాసుకోవాలి.

# స్టెప్ - 8.

ఉపాధ్యాయుడు పాఠం పూర్తి అయిన వెంటనే విద్యా ప్రమాణాల ఆధారంగా విద్యార్థుల స్థాయిని అంచనా వేయాలి. పిల్లల స్థాయిని రిజిష్టర్‌లో నమోదు చేయాలి. స్థాయిని బట్టి 'సి' గ్రూప్ వారికి ఉపాధ్యాయుడు తగిన కృత్యాలు తిరిగి కల్పించి 'ఎ' గ్రూప్‌కు వచ్చేటట్లు చూస్తాడు.

# సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులకు మనవి

ఈ పాఠ్యాంశమునకు సంబందించి ఇది ఒక నమూనా పాఠ్య ప్రణాళిక మాత్రమే.
దీనిని మీ స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రశ్నలు, చర్చనీయాంశములు మార్చుకోవచ్చు.
ఈ మాదిరి పాఠ్య ప్రణాళిక మనకు రాబోయే వృత్యంతర శిక్షణ మాడ్యూల్ నందు చోటు చేసుకుంటుంది.
సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులకు దసరా సెలవులలో శిక్షణ ఉండవచ్చు. దానికి సంసిద్ధపరుచుటకు ముందుగానే పాఠ్య ప్రణాళిక మీ ముందుకు తెస్తున్నాము. దీనిని అనుసరించి నూతన పాఠ్యపుస్తకమును సులభంగా భోదించగలరని మా ఆకాంక్ష. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులకు సేవ చేయడానికే మేము (కూనాటి సురేష్,శ్రీకాళహస్తి, కె.యస్వీ.కృష్ణారెడ్డి, రావులపాలెం, తూర్పుగోదావరి, శేఖర్, వరంగల్) కృషి చేస్తున్నాము. సీనియర్ ఉపాధ్యాయులు, పాఠ్యాంశములపై సాధికారత ఉన్న యువకులైన ఉపాధ్యాయులకూ ఇదే మా ఆహ్వానం. మన కృషి మరింత మందికి ఆదర్శం కావాలి. మన సబ్జెక్ట్ ఉన్నతికి తోడ్పడాలి. విద్యార్థులకు మంచి స్టడీ మెటీరియల్ అందాలి. ఉపాధ్యాయులకు గైడెన్స్‌గా ఉండే లెసన్ ప్లాన్స్ తయారుచేయాలి. మీరు కూడా మా కృషికి తోడయితే మరింత ముందుకు మనం వెళ్ళగలం.
ఇప్పటికే మేము 10వ తరగతికి తెలుగు, ఇంగ్లీషు మీడియంలకు మంచి నోట్సు తయారు చేసి ఉంచాము. తెలుగు మీడియం రూ.40, ఇంగ్లీషుమీడియం రూ. 45, (ప్రిన్సిపల్స్ ఆఫ్ వేల్యుయేషన్ ప్రకారం, విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో వ్రాయబడినవి, సుమారు 1000 ఫోటోలు, ప్రతీ చోట పాఠ్యాంశానికి

సంబందించిన మ్యాప్ జతచేయుట జరిగినది, బిట్ బ్యాంక్, మ్యాప్ పాయింటింగ్ ఇవ్వబడినవి. ప్రముఖ నాయకులు, స్వాతంత్ర్య ఉద్యమ నేతలు, అంతర్జాతీయ సంస్థలు, వాటి లోగోలు కూర్చబడినవి)

**10వ తరగతి జాగ్రఫీ డివిడిలు రూ.60 (పోస్టేజీ అదనం). కేవలం విద్యార్థులకు మంచి మెటీరియల్ తక్కువ ధరకు అందించాలనేదే మా సంకల్పం. లాభాపేక్ష లేదు. ఉపాధ్యాయులు సహకరించి విద్యార్థులకు మన మెటీరియల్ అందేలా చూడండి. మా వెబ్ అడ్రస్ గురుదేవ.కామ్ –న్యూ**

Sureshsrikalahasti.weebly.com/ gurudeva.weebly.com

**సోషల్ సబ్జెక్ట్‌కు సంబందించిన అన్ని అంశాలు ఈ సైట్‌లో మీరు పొందవచ్చు. ఉచితంగా డౌన్‌లోడ్ చేసు కోవచ్చు. పదవ తరగతి మెటీరియల్ కావలసినవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు**

**శ్రీ కూనాటి సురేష్ , శ్రీకాళహస్తి, చిత్తూరు జిల్లా, 9441775926.** 

**శ్రీ కె.యస్వీ. కృష్ణారెడ్డి, రావులపాలెం, తూర్పుగోదావరి జిల్లా, 9492146689,(బిఎస్ఎన్ఎల్), 9059946759(యూనినార్).**